# GOVERNMENT DEGREE COLLEGE, PUTTUR

# N.S.S ACTIVITIES

## (2016-2017)

## ABSTRACT

| S.No | Name of the Activity | Date (s) |
|---|---|---|
| 1 | International Day of Yoga | 21-06-2016 |
| 2 | Adoption of Village | August, 2016 |
| 3 | NSS Awareness & Orientation Programme | 10-08-2016 |
| 4 | Independence Day Celebration | 15-08-2016 |
| 5 | Literary competitions | 18-09-2016 |
| 6 | N.S.S Day Celebration | 24-09-2016 |
| 7 | Domalapai Dandayatra | 24-09-2016 |
| 8 | Campus Cleaning Programme | 07-09-2016 |
| 9 | Workshop on Digital Indian | 26-09-2016 |
| 10 | Vanam - Manam Programme | 10-10-2016 |
| 11 | Aids Awareness Rally | 01-12-2016 |
| 12 | Blood Donation Camp | 10-12-2016 |
| 13 | NSS Special Camp | 30-01-2017 to 05-02-2017 |
| 14 | Swatch Bharat Programme | January, 2017 |
| 15 | Medical Camp | 10-02-2017 |
| 16 | College Day Celebrations | 10-03-2017 |
| 17 | International Women's Day Celebration | 08-03-2017 |

The NSS wing (2Units) of the College conducted the following activities during the academic year 2016-2017.

## 1. International Day of Yoga:

On 21-06-2016 International Day of Yoga was celebrated. Nearly 100 N.S.S volunteers participated and performed different Aasanas. NSS volunteers played a major role in making the occasion a grand success. The Principal, Members of Teaching and Non-Teaching also participated in the programme.



Govt. Degree College, PUTTUR

4 కర్తవ్యదర్శి 23 జూన్ 2016, గురువారం

**నిత్యయువనంగా ఉండాలంటే యోగా అవసరం : రిటైర్డ్ ఎం.ఇ.వో కైలాసం**

(పుత్తూరు, కర్తవ్యదర్శి ప్రతినిధి) :

నిత్యం ఏదో ఒక ఒత్తిడితో అలసటతో పరుగులు తీస్తున్న నేటి పరిస్థితిలో నిత్యం యోగా చేయడం వల్ల ఆరోగ్యకరంగా ఉండడంతో పాటు నిత్యయువనంగా ఉంటారని రిటైర్డ్ ఎం.ఇ.వో కైలాసంయాదవ్ తెలిపారు. పుత్తూరులోని భారత్ సంఘం ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రంవారి సౌజన్యంతో నిర్వహించిన యోగా శిక్షణ తరగతిలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలో 72వేల నాడీవ్యవస్థలు ఉందని, వాటి పని చేయాలంటే వివిధ రకాల ఒత్తుళ్ళు ఉంటే మందగిస్తుందన్నారు. వాటిని ఉత్తేజపరచడానికి యోగా చేయడం వల్ల చురుకుగా పని చేయడానికి వీలు ఉంటుందన్నారు. రోజు కనీసం 10నిమిషాల నుంచి గంట పాటు యోగా నిర్వహించ వచ్చు అన్నారు. వీటి వల్ల మన ఆరోగ్యంతో పాటు వివిధ రకాల రోగాల నుండి దూరం కావడానికి వీలు ఉంటుందన్నారు. అనంతరం డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మోహరున్నీసా మాట్లాడుతూ చిన్న వయసులో ఉన్న యువత, విద్యార్థులు యోగా చేయడం వల్ల వారు ఆరోగ్యవంతులుగా ఉంటారని, మన దేశసంపదగా ఉన్న యోగాను ఇతర దేశాస్థులు చేస్తుంటే మన దేశంలో ఉన్న యువత ఎందుకు చేయకూడదు అన్నారు. నేడు మన ప్రధాని యోగా ప్రతి ఒక్కరు చేయాలని, తాను యోగా చేస్తున్నారని వివరించారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ శ్రీరాములు మాట్లాడుతూ యోగా మన పూర్వీకులు చేయడం వల్ల ఎంతో ఆరోగ్యవంతులుగా జ్ఞాపకశక్తి కలిగిన వారు ఉండేవారన్నారు. అలాగే మన పూర్వీకులు నిర్మించిన ఎన్నో కట్టడాలు, ఏంతలు నేటికి పటిష్టంగా ఉందన్నారు. అనంతరం భారత్ సంఘం అధ్యక్షుడు ఎం.కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న నెహ్రూ యువ కేంద్రం సౌజన్యంతో బ్లాక్ లెవల్, గ్రామీణ ప్రాంతాల్లో యోగాపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. అలాగే జాతీయ యోగా నాయకత్వంపై కార్యక్రమాలు నిర్వహించి యువత ద్వారా రాబోవు కాలంలో యోగా ప్రతి ఒక్కరు చేసే విధంగా అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టడంతోపాటు యోగా కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందన్నారు. స్వచ్ఛ భారత్, ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన, సుకన్య సమృద్ధి అకౌంట్, యువత చేపట్టే ప్రజాహిత కార్యక్రమాలపై ఎన్‌వైకే ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇందులో యువత 25అంశాలపై తమ ప్రాంతాల వారికి అవగాహన కల్పించడానికి వీలు ఉంటుందన్నారు. ఈ అవగాహన సదస్సు అనంతరం విద్యార్థులకు యోగాపై శిక్షణ నిర్వహించి విద్యార్థులచే చేయించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రవివర్మ, డాక్టర్ భాస్కర్‌రాజు, అధ్యాపకులు కృష్ణయ్య, శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


## 2. Adoption of Village:

Our NSS units adopted Govindapalem village of Narayanavanam Mandal which is 3 KM from the college for conducting various social service activities and special camping programme.




## 3. NSS Awareness & Orientation Programme:

On 10-08-2016 programme was conducted to create awareness and orientation among the volunteers. The Principal, P.O.'s, and members of the staff taught on the occasion.






## 4. Independence Day Celebration:

Our volunteers played a key role in celebrating the Independence Day in the college. After hoisting the National flag, Principal Dr. A. Vijaya Kumar delivered a key note address to mark the occasion. Prizes were distributed to the winners in different competitions conducted for the occasion. Some of our volunteers recited N.S.S songs. Our volunteers contributed their might in the smooth conducting of the celebration and in maintaining discipline on the campus during the

occasion.



## 5. Literary competitions:

On 18-09-2016 literary competitions on Essay writing, Elocution, Drawing, Songs and Rangoli were conducted to the NSS volunteers, winners were distributed prizes.



## 6. N.S.S Day Celebration:

N.S.S day was celebrated on 24.09.2016 on grand scale. In the meeting conducted to mark the occasion, Principal, Smt. S. Meharunnisa delivered the key note address asking the volunteers to motivate themselves to the cause of service to the nation. Winners in various competitions conducted on the occasion, were distributed prizes. To mark the occasion, activities like plantation, campus beautification and garbage lifting was conducted.




## 7.Domalapi Dandayatra:

A meaningful and purposeful programme “Domalapi Dandayatra” was conducted on 24-09-2016. A rally with the NSS volunteers and the faculty of the college were conducted and went to nearby village C.T. R. Natham and created awareness in village people about cleanliness and bad impacts of health by mosquitoes. Told the villages to keep the premises and canals very clean and Dry day to be maintained on every Friday. Municipal Sri. P.Srihari Babu Commissioner also joined the rally.


ESTD. 1983 GOVT. DEGREE & P.G. COLLEGE - PUTTUR
(NAAC Accredited 'B' Grade 2013-18)
GOVT. DEGREE COLLEGE, PUTTUR
NSS UNIT
దోమల పై దండ యాత్ర
పరిసరాల పరిశుభ్రత
తేది : 24-09-2016


NSS UNIT



ఆంధ్రజ్యోతి
పుత్తూరు
చిత్తూరు | సోమవారం 3, అక్టోబరు 2016 13
పుత్తూరు | వడమాలపేట | విదురుకుప్పం | కార్వేటినగరం | శ్రీరంగరాజపురం | నారాయణవనం

దోమలపై దండెత్తండి

పుత్తూరు: దోమలపై దండెత్తి రోగాలను దూరం చేయాలని ఎస్వీయూ పాలకవర్గసభ్యుడు, పుత్తూరు డిగ్రీ కళాశాల రసాయనశాస్త్ర విభాగాధిపతి అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం పుత్తూరు డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకుల ఆధ్వర్యంలో దోమల నివారణపై ర్యాలీ నిర్వహించారు. దోమల కారణంగా మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి జ్వరాలు వ్యాప్తి చెందుతాయని చెప్పారు.

విద్యార్థుల ర్యాలీ

## 8. Campus Cleaning Programme:

The N.S.S units of our college conducted campus cleaning programme, several times on a regular basis. Thorny bushes in and around the college buildings including the college play ground. Weeds were rooted out, garbage was lifted from the college premises. The college roof tops which were littered with dry leaves were cleaned, class room, verandas and departments have been cleaned from time to time.





స్వచ్ఛవీరులు.. ఆరోగ్య వారధులు

పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు • పరిశుభ్రంగా ఆవరణలు

పాఠశాల ఆవరణలో శుభ్రం చేస్తున్న దృశ్యం

ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలి

పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం తొలగిస్తున్న విద్యార్థులు

పుత్తూరు డిగ్రీ కళాశాల ఆవరణను శుభ్రం చేసిన అధ్యాపకులు, విద్యార్థులు

పాఠశాల ఆవరణం

- కిశోర్, విద్యార్థి

అందరం కలిసి శుభ్రం చేశాం

- త్రిమూర్తి

## 9.Workshop on Digital Indian:

26-09-2016. the Ministry of Electronics and Information Technology, Government of Indian, Conducted a Workshop on Digital Indian on 26-09-2016 at Srinivasa Auditorium, S.V. University, Tirupati Dr.M. Aruna Kumari, NSS Programme officer, Unit –II and 10 best NSS Volunteers participated in this workshop and obtained certificates. Govt. Degree College, PUTTUR students won second prize in Quiz competition.





లో ఆయన ప్రత్యేక ఆకర్షణగా
యనను ఎమ్మెల్యే అభినందించారు.

పేంద్రకు నగరి ఎమ్మెల్యే రోజా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు.

# క్విజ్ పోటీల్లో పుత్తూరు విద్యార్థుల ప్రతిభ

పుత్తూరు రూరల్: డిజిటల్ ఇండియా వర్క్‌షాప్ ఎన్ఎస్ఎస్ విభాగం క్విజ్ పోటీల్లో పుత్తూరు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఇటీవల ఎస్వీయూలో జరిగిన యూనివర్సిటీ స్థాయి క్విజ్ పోటీల్లో ద్వితీయ బహుమతి పొందినట్లు చెప్పారు. విజేతలను ప్రిన్సిపాల్ మెహరున్నీసా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మరింతగా శ్రమించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పట్టుదలతో మరిన్ని విజయాలు సాధించాలని చెప్పారు. విద్యార్థులు సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీరాములు, అధ్యాపకులు రవివర్మ, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మెహరున్నీసా, ఉపాధ్యాయులు**

## 10. Vanam - Manam Programme:

Vanam-Manam programme was conducted 10-10-2016 on grand scale Principal, NSS Programme officers, NSS Volunteers, Teaching & Non-Teaching staff were participated and planted 100 saplings in the college premises.



## 11. Aids Awareness Rally:

To mark the world AIDs day, on 01-12-2016 a massive rally with NSS volunteers and other students was conducted. NSS volunteers visited the streets of the town raising slogans to create awareness about the manace of AIDs, during launching the rally Principal, NSS Po's and other members of the faculty participated in the occasion.



## 12. Blood Donation Camp:

Under the aegis of NSS wing of the college, A Blood Donation camp was conducted on 10-12-2016, where 80 units of blood was collected, and 200 students were screened and about their blood groups, B-complex, Iron tablets, A-Vitamin tablets were distributed to the needy students.



21

Govt. Degree College, PUTTUR, Chittoor Dist.
Blood Donation Camp 09-12-2016
(Model Blood Bank, S.V.R.R. Govt. Hospital, Tirupati)
Conducted by IQAC, RRC, NCC, NSS in collaboration with HDFC, PUTTUR

ANDHRA JYOTHI

## రక్తదానం సామాజిక బాధ్యత



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

పుత్తూరురూరల్: రక్తదానం సామాజిక బాధ్యత అని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ అన్నారు. డిగ్రీ కళాశాల, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, రుయా ఆస్పత్రి సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీరాములు మాట్లాడుతూ.. రక్తదానం ప్రజల ప్రాణాలను కాపాడడమే గాక ఆపదలో ఉన్నప్పుడు, రక్తం అవసరమైనప్పుడు సులభంగా పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ జయచంద్రబాబు, హెచ్‌డీఎఫ్‌సీ అధికారులు వెంకటేశ్వరులు, జానకిరాం, బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఎన్‌సీసీ అధికారి కామ్లునాయక్, భాస్కర్‌రాజు, విద్యార్థులు పాల్గొన్నారు

10.12.2016

## అన్ని దానాల్లో కన్నా రక్తదానం మిన్న

పుత్తూరు, న్యూస్‌టుడే: అన్ని దానాల్లో కన్నా రక్తదానం మిన్న అని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పుత్తూరు డిగ్రీ కళాశాలలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, రుయా ఆస్పత్రి సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రక్తం ఇవ్వడం ద్వారా శక్తి తగ్గిపోతుందనే అపోహలు తొలగించుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి రక్తదానం చేయాలన్నారు. తద్వారా ఎన్నో ప్రాణాలు కాపాడుకోవచ్చన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో రక్తం దొరకకుండా ప్రాణాలు కోల్పోయిన వారెందరో ఉన్నారన్నారు. ఈ సందర్భంగా 80 యూనిట్ల రక్తాన్ని విద్యార్థులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరాములు, రెడ్ రిబ్బన్ క్లబ్ సమన్వయకర్త జయచంద్రబాబు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అధికారులు వెంకటేశ్వర్లు, జానకీరామ్, మునికృష్ణ, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, కెరీర్ గైడెన్స్ విభాగం కన్వీనర్ డాక్టర్ భాస్కర్‌రాజు, ఎన్‌సీసీ సమన్వయకర్త కామ్లినాయక్, అధ్యాపకులు డాక్టర్ అరుణ, గోవిందరాజులు, దీనదయాళ్, సురేంద్ర, నీరజ, రామస్వామి, రవి, మణి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, రుయా బ్లడ్ బ్యాంకు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో రక్తందానం చేస్తున్న విద్యార్థులు

EENADU 10.12.2016

## 13. NSS Special Camp:

A Special Camping programme from 30-01-2017 to 05-02-2017 was conducted at Govindapalem (Unit- I) and Kalyana Puram (unit- II) of Narayanavanam Mandal. 90 volunteers Participated in the camp. A range of different activities like socio-economics survey, interaction with aged people, SHG women, Youth of the village and children of the host school were taken up. Campus cleaning, beautification of the village, plantation activity, mending the path ways were conducted during the programme. Various competition where conducted to the students and prize were distributed to the students by Principal Dr. A. Vijaya Kumar, NSS P.O's Sri M. Ramaswamy, and Dr. M . Aruna Kumari other staff member participated in the programme.





Govt. Degree College, PUTTUR

NSS Special Camping

Press Date 07-02-2017

## విద్యార్థులు సేవా, సామాజిక రంగాల్లో రాణించాలి

పుత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు సేవా, సామాజిక రంగాల్లో రాణించాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని గోవిందపాళెం, కళ్యాణపురంలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా ఎలాంటి అంటురోగాలు దరిచేరవన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. జాతీయ సేవా విభాగం అధికారిణి అరుణకుమారి మాట్లాడుతూ విద్యార్థులు గ్రామంలో 100 మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ మొక్కలను గ్రామస్థులు సంరక్షించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవావిభాగం అధికారి రామస్వామి, కోడూరు ఏడీపీ సుబ్రమణ్యం, అధ్యాపకులు జీవనజ్యోతి, కాష్మీనాయక్, ఉపాధ్యాయులు అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌కుమార్

## సమష్టి కృషితోనే విజయం సాధ్యం

పుత్తూరు: సమష్టి కృషితోనే విజయం సాధించవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని గోవిందపాళెంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. గత 7 రోజులుగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం తరఫున విద్యార్థులు గోవిందపాళెం, ఉజ్జినాయుడు కండ్రిగ గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామాల్లో వీధులను శుభ్రపరిచి, సుమారు 100 మొక్కలను నాటారు. అలాగే సామాజిక-ఆర్థిక సర్వే నిర్వహించి గ్రామీణులకు ఆరోగ్యం, వ్యాధులపై అవగాహన కలిగించారు. సోమవారం ముగింపు సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు ముఖ్యంగా ఐక్యత, అవగాహనతో ఉండాలని సూచించారు. రెండు గ్రామాల్లో విద్యార్థులు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంపై ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామస్వామి, అరుణకుమారి, ఏడీప కోడూరు సుబ్రమణ్యం, అధ్యాపకులు అశోక్, జీవనజ్యోతి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కాష్మీనాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 14. Swatch Bharat Programme:

The Swatch Bharat Programmes was conducted regularly from the month of January, 2017, in the part of that programme campus premises and College road was cleaned and bring awareness among the students about cleanliness.



## 15. Medical Camp:

Medical camp for NSS volunteers & students were conducted on 10-02-2017on a large scale. Eye checkup dental checkup and General checkup were done by Medical officer ophthalmologist, Dentist, Principal Dr. A. Vijaya Kumar, NSS Programme officer, Teaching and Non-Teaching staff were participated in this programme.





# విద్యార్థులు ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**పుత్తూరు, న్యూస్‌టుడే:** విద్యార్థులు ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, తద్వారా పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించవచ్చని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కంటి, దంత వైద్యులచే వేద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతికంగా వస్తున్న మార్పుల నేపథ్యంలో చిన్న వయస్సులోనే కంటి, దంత సమస్యలు వేధిస్తున్నట్లు తెలిపారు. కొన్ని సూచనలు పాటిస్తే వాటని నియంత్రించుకోవచ్చన్నారు. ఉచితంగా మందులు కేకేసీ విద్యా సంస్థల అధినేత కుప్పయ్యశెట్టి అందించారన్నారు. గుడ్‌షెఫర్డ్ ఆస్పత్రి సిబ్బంది ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి వైద్యనిపుణురాలు డాక్టర్ రాధికారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం స్మార్టు ఫోన్లు వినియోగం పెరగడంతో పిల్లల్లో కంటి సమస్యలు అధికమవుతున్నట్లు తెలిపారు. ఎక్కువగా టీవీలు, స్మార్టు ఫోన్లు చూడవద్దన్నారు. ప్రతి ఒక్కరూ ఆరు మాసాల కొకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. దంత వైద్యునిపుణులు లావణ్యకుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు దంత పరిరక్షణపట్ల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అరుణ్‌కుమార్, అరుణకుమారి, కామ్లీనాయక్, నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్

## 16. College Day Celebrations:

NSS volunteers played very active role during the college day celebration held on 10-03-2017. They contributed their best in maintaining the discipline during the celebration. Certificates were give to the best volunteers and prizes were distributed to the NSS volunteers who emerged winners in various competitions conducted in view of the college day celebration.





Pu ur, Chittoor Dist., A.P.
DEGREE COLLEGE:PUTTUR,A.P.



# విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

పుత్తూరు: క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం అవసరమని ఎస్వీ యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ భాస్కర్ తెలిపారు. శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణలో 34వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఉన్నత స్థాయికి చేరుకోవడానికి దగ్గరిదారులు ఉండవని, కష్టపడితేనే అనుకున్న లక్ష్యాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. వైస్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ 34 సంత్సరాల కిందట అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రారంభమైన కళాశాల ఉప్పుడు పీజీ స్థాయికి చేరుకొందని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, షీల్డులు బహుకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడు డాక్టర్ అరుణ, అధ్యాపకులు డాక్టర్ రవివర్మ, డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్ కామ్లీనాయక్, డాక్టర్ భాస్కర్‌రాజు, సురేష్‌బాబు, సుధాకర్, గోవిందరాజులు, సుబ్రమణ్యం, శ్రీదేవి, లత, చిన్నపాపమ్మ, శైలజ, వేణుగోపాల్, రెడ్డినాయక్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

## 17.International Women's Day Celebration

International Women's Day was celebrated on 08-03-2017 Dr. C.Sreeramulu, Vice-Principal Presided over the celebrations. All the faculty members and students were participated in this programme.






## సదస్సు స్ఫూర్తిని కొనసాగించాలి

పుత్తూరు: మహిళా పార్లమెంట్‌కు హాజరైన ప్రముఖ మహిళల నుంచి స్ఫూర్తి పొంది, జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగేందుకు ప్రతి ఒక్క విద్యార్థిని కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీరాములు మాట్లాడుతూ స్త్రీ సమానత్వం గురించి వివరించారు. మహిళా సాధికారిత విభాగం సమన్వయకర్త డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు తమ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో ముఖాముఖి మాట్లాడిన విద్యార్థినులు గాయత్రి, శృతి, రాజేశ్వరి, భగవతి తదితరులను అధ్యాపకులు అభినందించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్